ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని తులేకలాన్‌లో శుక్రవారం మదార్‌సావుల దర్గా ఉర్సులో గ్రంథాలయ సంస్థ జిల్లా మాజీ చైర్మన్ సత్తువెంకటరమణారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.
– ఇబ్రహీంపట్నంరూరల్, జనవరి 10

అసంపూర్తి భవనాలను పూర్తి చేయాలి

- బీఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు నేనావత్ పత్యానాయక్
- పట్టణంలో బైక్ ర్యాలీ
- తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేత



ఆమనగల్లు తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ చెన్నకేశవులుకు వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

ఆమనగల్లు, జనవరి 10 : ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలో బీఆర్ఎస్ పాలనలో పనులు ప్రారంభించి చివరి దశలో నిలిచిపోయిన ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డు పనులను వెంటనే పూర్తి చేయాలని బీఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు నేనావత్ పత్యానాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అసంపూర్తి భవనాలను పూర్తి చేయాలనే నినాదంతో బీఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు నేనావత్ పత్యానాయక్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం నుంచి బైక్ ర్యాలీ ప్రారంభించి ప్రధాన జాతీయ రహదారుల గుండా వెళ్లి మార్కెట్ యార్డులో ఉన్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డు భవనాన్ని పరిశీలించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుని ఆర్ఐ చెన్నకేశవులుకు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయంలో మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి రూ.2.50 కోట్లు కేటాయించి కొంత మేర భవన నిర్మాణ పనులు చేయించారని భూవివాదం కారణంగా భవన నిర్మాణ పనులు నిలిచిపోయావన్నారు. అలాగే మార్కెట్ యార్డులో చిరు వ్యాపారుల కోసం ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డు మంజూరు చేసి దాని భవన నిర్మాణానికి రూ.4.50 కోట్లు కేటాయించి పనులు కొంత మేర జరిగాయని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 13 నెలలు కావస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల భూ వివాదాన్ని పరిష్కరించకుండా, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డు నిర్మాణ పనులను నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం వహించడం సరికాదన్నారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కింగ్ ప్రెసిడెంట్ నిరంజన్ గౌడ్, సీనియర్ నాయకులు సయ్యద్ ఖలీల్, వస్పుల సాయిలు, శ్రీనునాయక్, కమతం వెంకటయ్య, సురేందర్ రెడ్డి, నాయకులు రమేశ్ నాయక్, వెంకటేశ్, కొమ్ము ప్రసాద్, ఎనుమల్ల రమేశ్, జంతుక కిరణ్, శివకుమార్, రమేశ్‌నాయక్, ప్రశాంత్ నాయక్, ఈశ్వర్‌నాయక్, లండం యాదయ్య, సైదుల్ గౌడ్, నాగిళ్ల జగన్, గణేశ్, మహేశ్ నేత, శ్రీరాములు, కృష్ణయాదవ్, యాదయ్య, జంతుక శివ, దేవేందర్, గణేశ్‌నాయక్, గిరి, కుమార్, విక్రమ్, జంగయ్య, మాల్యా, మణిపాల్, మహేశ్, వెంకటేశ్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

మొయినాబాద్, జనవరి 10 : తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యా సంస్థ ఆధ్వర్యంలో కొనసాగుతున్న బాలుర, బాలికల పాఠశాలలో 5వ తరగతిలో ప్రవేశాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని చిలుకూరు గురుకుల బాలుర పాఠశాల ప్రిన్సిపాల్ దేవేందర్, చేవెళ్ల గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ మాలతి వేర్వేరు ప్రకటనలో పేర్కొన్నారు. దరఖాస్తుల ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైందని తెలిపారు. ఫిబ్రవరి ఒకటో తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ప్రస్తుతం విద్యా సంసవత్సరం (2024-25) 4వ తరగతి చదువుతూ ఉండాలని సూచించారు. ఎస్‌సీ , ఎస్‌టీ, బీసీ, జనరల్ గురుకులాల్లో 5వ తరగతిలో ప్రవేశానికి సంసిద్ధులు కావాలని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ గురుకులాల్లో 6 నుంచి 9వ తరగతి వరకు ఉన్న ఖాళీలను భర్తీ చేసేందుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. https://tgcet.cgg.gov.in ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవడానికి కులం సర్టిఫికెట్ నంబర్, ఆదాయం సర్టిఫికెట్ నంబర్, ఆధార్ నంబర్, బర్త్ సర్టిఫికెట్, ఫొటో అవసరమన్నారు.

యువత చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

సాలార్‌పూర్‌లో క్రీడాకారులకు జర్కీలను అందజేస్తున్న మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్, మాజీ ఎంపీటీసీ ప్రియారమేశ్‌నాయక్

కడ్తాల్, జనవరి 10 : విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని సాలార్‌పూర్‌లో నిర్వహించిన ఎస్‌పీఎల్-క్రికెట్ టోర్నమెంట్‌ను, మాజీ ఎంపీటీసీ ప్రియారమేశ్‌నాయక్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువతకు చదువుతో పాటు క్రీడలు అంతే ముఖ్యమని తెలిపారు. క్రీడలతో స్నేహబంధాలు పెంపొందడంతోపాటు మానసికోల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. బీఆర్ఎస్ పాలనలో క్రీడలకు పెద్దపీట వేసి, గ్రామాల్లో క్రీడా మైదానాలను ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. అనంతరం క్రీడాకారులకు జర్కీలను అందజేశారు. కార్యక్రమంలో పంతూనాయక్, సాయిలు, బాబా, జంగయ్య, కుమార్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా సంక్రాంతి క్రీడోత్సవాలు

పోటీ పడుతున్న విద్యార్థులు

పెద్దఅంబర్‌పేట, జనవరి 10: పెద్దఅంబర్‌పేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎస్ఎఫ్ఐ అబ్దుల్లాపూర్‌మెట్ మండల కమిటీ ఆధ్వర్యంలో సంక్రాంతి క్రీడోత్సవాలు నిర్వహించారు. విద్యార్థులకు వాలీబాల్, ఖోఖో, కబడ్డీ పోటీలు ఏర్పాటు చేశారు. విద్యార్థులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా మాజీ కార్యదర్శి ఈ నర్సింహ, జిల్లా ఉపాధ్యక్షుడు గుండె శివకుమార్, , నాయకులు సాయి, వంశీ, శ్రీశైలం, సలీం తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న లయన్స్ క్లబ్ జిల్లా ఫస్ట్ వైస్ గవర్నర్ డాక్టర్ మహేంద్రకుమార్‌రెడ్డి, సభ్యులు

కడ్తాల్, జనవరి 10 : ఆమనగల్లు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని లయన్స్ క్లబ్ జిల్లా ఫస్ట్ వైస్ గవర్నర్ డాక్టర్ మహేంద్రకుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఎల్‌సీఐఎఫ్ ఏరియా లీడర్ లయన్ నరేందర్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీల్స్ అండ్ వీల్స్ కార్యక్రమాన్ని క్లబ్ అధ్యక్షుడు లక్ష్మారెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకలితో అలమటించే వారి కోసం అన్నదానం కార్యక్రమం చేపట్టడం గొప్ప విషయమని తెలిపారు. అనంతరం 320 మందికి అన్నదానం నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి మహేశ్, పీఆర్వో పాషా, కోశాధికారి నర్సింహ, సభ్యులు రమేశ్, రాజేందర్‌యాదవ్, తరుణ్, దాసు, శ్రీనివాస్, రాజు, అంజయ్య పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణపై కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు

కడ్తాల్, జనవరి 10: ఎస్సీ వర్గీకరణ ప్రక్రియలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర జాప్యం చేస్తూ కుట్రలు పన్నుతున్నదని ఎమ్మార్పీఎస్ జిల్లా కోఆర్డినేటర్ మద్దిలేది మాదిగ మండిపడ్డారు. శుక్రవారం తలకొండపల్లిలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పెంటనోళ్ల ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకుల సమావేశం పోతుగంటి కృష్ణ మాదిగ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రేవంత్‌రెడ్డి మొండి వైఖరిని తిప్పికొట్టేందుకు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామనారు. వర్గీకరణ సాధన కోసం మంద కృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపు మేరకు ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న, 'లక్ష డప్పులు-వేయి గొంతులు' ప్రదర్శనను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు బాబు మాదిగ, జిల్లా కోర్డినేటర్ ప్రశాంత్, నాయకులు శంకర్‌రావు, రవి, చిట్టిబాబు, రామచంద్రయ్య, కిరణ్, శ్రీకాంత్, మైసయ్య, మల్లేశ్, శ్రీనివాస్, నారాయణ, మహేశ్, సతీశ్, ఆనంద్, రమేశ్, కృష్ణ, జంగయ్య, సంజీవ, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కోఆర్డినేటర్ మద్దిలేది మాదిగ

తాటి చెట్లు నరికివేతపై కేసు నమోదు

కడ్తాల్, జనవరి 10 : ఎలాంటి అనుమతులు లేకుండా తాటి చెట్లు నరికివేసిన ఘటన శుక్రవారం ఆమనగల్లు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో పరిధిలో జరిగింది. సీఐ బద్యా నాథ్ చౌహాన్ తెలిపిన వివరాలు.. మండల పరిధిలోని చరికొండ, ముద్విన్, ఎక్వాయిపల్లి, మర్రిపల్లి, మాడ్గుల్ మండల పరిధిలోని నాగిళ్ల గ్రామాలకు చెందిన గీతా కార్మికులు... నిత్యం హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, మాల్కాజ్‌గిరి జిల్లాలకు తాటి కల్లును సరఫరా చేస్తూ జీవనోపాధి పొందుతున్నారు. సరికొండకు చెందిన కొత్త శ్రీరాములు, నాగిళ్లకు చెందిన నక్కెర గోపాల్, బుగ్గ రాములు తమ పొలాల్లోని 70 తాటి చెట్లను ఎలాంటి అనుమతి లేకుండా నరికివేశారు. సమాచారం మేరకు ఆయా గ్రామాల్లోని నరికివేసిన తాటి చెట్లను పరిశీలించారు. శ్రీరాము లు, గోపాల్, రాములుపై కేసులు నమోదు చేశారు. అనుమతి లేకుండా తాటి చెట్లను నరికితే చర్యలు తప్పవని హెచ్చరించారు. తాటి చెట్ల ను నరికితే 8712658742, 9000571671 నంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ఆమనగల్లు, జనవరి 10 : ఆమనగల్లు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో మరమత్తుల దష్ట్యా శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నామని ఆ శాఖ ఏఈ శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. చింతలపల్లి, మంగళపల్లి, మేడిగడ్డ, శంకర్‌కొండ తండా గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని తెలిపారు.

సమావేశంలో పాల్గొన్న అధికారులు

అభివృద్ధి ప్రణాళికపై ప్రత్యేక సమావేశం

ఆమనగల్లు, జనవరి 10 : మండల పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం మండల ప్రత్యేకాధికారి ఆదిలక్ష్మి ఆధ్వర్యంలో బ్లాక్ పంచాయతీ, గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికపై సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మండలంలోని వివిధ శాఖల అధికారులు పాల్గొని 2025-26 సంవత్సరానికి సంబంధించి అభివృద్ధి ప్రణాళికలను శాఖల వారీగా వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కుసుమ మాధురి, మండల విద్యాధికారి పాండు, అన్ని శాఖల అధికారులు, గ్రామ పంచాయతీల కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

జేపీ దర్గా ఉర్సు షరీఫ్‌కు ఏర్పాట్లేవీ..

- 16 నుంచి జహంగీర్ పీర్ దర్గా ఉర్సు
- ఉత్సవాలకు ఇప్పటి వరకు పైసా విదిలించని వక్ఫ్ బోర్డు
- అరకొరగా ఉత్సవ ఏర్పాట్లు
- అపరిశుభ్రతకు కేరాఫ్‌గా జేపీ దర్గా
- దర్గాను త్వరగా ముస్తాబు చేయాలంటున్న భక్తులు

అరిశుభ్రంగా ఉన్న దర్గా పరిసరాలు

కొత్తూరు, జనవరి 10 : రాష్ట్రంలోనే ప్రాముఖ్యత కలిగిన జహంగీర్ పీర్ దర్గా ఉర్సు షరీఫ్ ఉత్సవాలు ఈ నెల 16 నుంచి జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో ఉర్సుకు ఏర్పాట్లు చేయాల్సిన వక్ఫ్ బోర్డు ఆ దిశగా చర్యలు తీసుకుంటున్న ఆనవాళ్లు కన్పించడంలేదు. జహంగీర్ పీర్ దర్గా ఉర్సు షరీఫ్‌కు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వస్తారు. అందుకోసం దర్గాను ముస్తాబు చేయడంతో పాటు పరిశుభ్రతా పనులు చేపట్టాల్సి ఉంది. వచ్చే గురువారం నుంచి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. వేలాదిగా తరలి వచ్చే భక్తులకు కోసం సకల ఏర్పాట్లు చేయాల్సి ఉంది. అందుకు సమాయత్తం కావాల్సిన వక్ఫ్ బోర్డు అధికారులు ఆ దిశగా కార్యాచరణ రూపొందించిన దాఖలాలు కనిపించడం లేదు. దర్గా పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయి.

గతేడాది ఉర్సుకు రూ.13 లక్షలు

గతేడాది బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వక్ఫ్ బోర్డు ఉర్సు కోసం రూ.13 లక్షలు విడుదల చేసింది. దీంతో అధికారులు భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు చేశారు. ఏడాది ఉత్సవాలు దగ్గరపడుతున్నా ఇప్పటి వరకు నిధులు విడుదల కాలేదు. ఏర్పాట్లు ఎలా చేయాలని అధికారులు ఆలోచిస్తున్నారు. ఈ విషయమై దర్గా సూపరింటెండెంట్ అబ్దుల్ సత్తార్‌ను ప్రశ్నించగా ఇప్పటి వరకు నిధులు విడుదల కాలేదని చెప్పారు. ఏర్పాట్లు మాత్రం జరుగుతున్నాయని వివరించారు. దర్గాకు రంగులు వేశామని చెప్పారు. అలాగే లైటింగ్, మొబైల్ టాయిలెట్స్ ఇతర భద్రతా పనులు చేపట్టాల్సి ఉందని వివరించారు. భక్తులు మాత్రం దర్గాను ముస్తాబు చేసి ఉర్సు షరీఫ్‌ను ఘనంగా నిర్వహించాలని కోరుతున్నారు.

అరిశుభ్రంగా ఉన్న దర్గా పరిసరాలు

గెలుపోటములను సమానంగా స్వీకరించాలి

కేపీఎల్-3 క్రికెట్ టోర్నమెంట్ విజేత జట్టుతో చల్లా నర్సింహారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు

కడ్తాల్, జనవరి 10 : క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలని తెలంగాణ అర్బన్ ఫైనాన్స్, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి అన్నారు. సంక్రాంతిని పురస్కరించుకొని కడ్తాల్‌లో మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి తన తండ్రి నారాయణరెడ్డి జ్ఞాపకార్థం నిర్వహించిన కడ్తాల్ ప్రీమియర్ లీగ్ (కేపీఎల్) సీజన్-3 క్రికెట్ టోర్నమెంట్ శుక్రవారం ముగిసింది. బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంలో నర్సింహారెడ్డితోపాటు నాయకులు పాల్గొని మాట్లాడారు. క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. అనంతరం టోర్నీలో ప్రథమ స్థానంలో నిలిచిన అనిల్‌గౌడ్ (ఈగిల్స్) టీమ్‌కు రూ.30,116, రన్నరప్‌గా నిలిచిన కిరణ్ (స్మాషర్స్) జట్టుకు రూ.20,116 నగదుతోపాటు ట్రోఫీలను శ్రీనివాస్‌రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్‌పర్సన్ గీత, సినీ నటుడు ప్రభాస్‌శ్రీను, బీసీ సంక్షేమ సంఘం మండలాధ్యక్షుడు వెంకటేశ్, నిర్వాహకులు రాజు, సన్నీగౌడ్, దేవేందర్‌గౌడ్, సంతోశ్, మహేందర్‌రెడ్డి, మహేశ్, రవి, అశోక్‌రెడ్డి, ఇమ్రాన్, నాయకులు నర్సింహ, బీచ్యానాయక్, బీక్యానాయక్, హన్మానాయక్, ఆంజనేయులు, రాములుగౌడ్, వెంకటేశ్, గణేశ్‌గౌడ్, జగన్, జహంగీర్ అలీ, డాక్టర్ శ్రీను, రవీందర్‌రెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, సత్యంయాదవ్, రమేశ్, ప్రభులింగం, జగన్‌యాదవ్, దాసు, అంజి, శ్రీకాంత్, బాబా తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

ఆమనగల్లు:స్వామి వివేకానంద చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

ఆమనగల్లు, జనవరి 10 : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం టీఎస్ఎస్‌వో రాష్ట్ర కార్యదర్శి కర్రె సుదర్శన్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను నిర్వహించారు. కార్యక్రమానికి మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు పాపిశెట్టి రాము, విద్యార్థి జేఏసీ చైర్మన్ రాజు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోల్ల రాఘవేందర్, మాజీ ఏఎంసీ డైరెక్టర్ రమేష్ నాయక్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధాన వక్తలు మాట్లాడుతూ.. స్వామి వివేకానంద బోధనలు యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. ప్రతి ఒక్కరూ స్వామి వివేకానందుడిని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో నాయకులు మీసాల చిక్కి, యాదగిరి, నాగరాజు, శివ, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

షాబాద్ : విద్యార్థుల్లోని ప్రతిభా పాఠవాలను పెంపొందించేందుకు వ్యాసరచన పోటీలు ఎంతో దోహదం చేస్తాయని షాబాద్ బాలుర ఉన్నత పాఠశాల హెచ్ఎం గోవింద్ అన్నారు. శుక్రవారం షాబాద్‌లో బాలుర ఉన్నత పాఠశాలలో వివేకానంద జయంతిని పురస్కరించుకుని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు వివేకానంద పొదుపు సంఘం ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు ఈ నెల 12న నగదు పురస్కరాలు అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు మల్లికార్జున్, రజనీకాంత్, చంద్రయ్య, గౌరీశ్వర్, రాము, ఉపాధ్యాయులు సుశీల, బాల్‌రాజ్, కరుణాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

షాబాద్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నిర్వహిస్తున్న వ్యాసరచన పోటీలు

ఫార్మా ప్లాట్ల లబ్ధిదారుల జాబితా విడుదల

యాచారం, జనవరి 10 : ఫార్మాసిటీ అభివృద్ధి కోసం భూములు కోల్పోయిన భూ నిర్వాసితులకు అందజేసే ఫార్మాప్లాట్ల లబ్ధిదారుల జాబితాను ఆయా గ్రామాల్లో రైతులకు అందుబాటులో ఉంచామని తహసీల్దార్ అయ్యప్ప శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని నాలుగు గ్రామాలకు కలిపి ఎకరాకు 121గజాల చొప్పున మొత్తం 3745 ప్లాట్లు కేటాయించినట్లు ఆయన తెలిపారు. ఇందులో కుర్మిద్ద 1240, నానక్‌నగర్‌లో 359, మేడిపల్లి 1601, తాటిపర్తి 545 గ్రామాల వారీగా పాట్లు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. రైతుల పేర్లు కేటాయించిన ప్లాట్లకు పంబంధించిన పూర్తి జాబితాను ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో నోటీసు బోర్డులో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ప్లాట్లకు పంబంధించి ఎవరికైనా ఎలాంటి అభ్యంతరాలు ఉన్నా తహసీల్దార్ కార్యాలయంలో, ఇబ్రహీంపట్నం ఆర్డీవో కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని ఆయన కోరారు. షిర్యాదుల మేరకు పూర్తి స్థాయిలో పరిశీలించి అర్హులకు ప్లాట్లను అందజేసేందుకు కృషి చేస్తామన్నారు. త్వరలోనే లాటరీ పద్ధతిలో ప్లాటు నెంబర్లు కేటాయించి రైతుల పేరు మీద రిజిష్ట్రేషన్ చేస్తామని తెలిపారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలి

మాట్లాడుతున్న ఎంఈవో లక్ష్మణ్‌నాయక్

షాబాద్, జనవరి 10: విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని షాబాద్ మండల విద్యాశాఖ అధికారి లక్ష్మణ్ నాయక్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని సర్దార్‌నగర్ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్వయం పరిపాలనలో భాగంగా కలెక్టర్‌గా దినేశ్, డీఈఓగా ఈశ్వర్, ఎంఈవోగా వర్ష, హెచ్ఎంగా చరణ్ తదితర విద్యార్థులు ఎంతో చక్కగా విధులు నిర్వర్తించారు. ఈ సందర్భంగా ఎంఈవో లక్ష్మణ్‌నాయక్ మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి చదువుకుని మంచి ప్రయోజకులు కావాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న విద్యార్థులకు భవిష్యత్తులో మంచి అవకాశాలు లభిస్తాయని స్పష్టం చేశారు. విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠాలు బోధించడం సంతోషకరమని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మాసబ్ చెరువుకు హద్దులు ఏర్పాటు చేయాలి

మాసబ్ చెరువును పరిశీలిస్తున్న పరిరక్షణ సమితి సభ్యులు

తుర్కయాంజాల్, జనవరి 10 : తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మాసబ్ చెరువును పూర్తిస్థాయిలో సర్వే చేసి హద్దులను ఏర్పాటు చేయడంతో పాటుగా సర్వే నంబర్ 205 కూడా సర్వే చేసి చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిని వెలికి తీయాలని తుర్కయాంజాల్ మాసబ్ చెరువు పరిరక్షణ సమితి సభ్యులు డిమాండ్ చేశారు. శుక్రవారం మాసబ్ చెరువు పరిరక్షణ సమితి సభ్యులు మాసబ్ చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఇటీవల చెరువును పరిశీలించిన నేపథ్యంలో సర్వే నంబర్ 205లోని 12 ఎకరాల భూమికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. సర్వే నంబర్ 205ను పూర్తి స్థాయిలో సర్వే చేసి చెరువు ఎఫ్‌టీఎల్ భూమిని వెలికితీయాలని కోరారు. అలాగే మాసబ్ చెరువును సాంకేతిక పరిజ్ఞానంతో ప్రభుత్వం సర్వే చేయించి హద్దులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తుర్కయాంజాల్ మున్సిపాలిటీ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కల్యాణ్ నాయక్, కొశికె అయిలయ్య, మాసబ్ చెరువు పరిరక్షణ సమితి అధ్యక్షుడు బచ్చిగళ్ల రమేశ్, రాష్ట్ర నాయకుడు బోసుపల్లి ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన

బాకారం రోడ్డు పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య

మొయినాబాద్, జనవరి 10 : మండల పరిధిలోని ఎన్కేపల్లి నుంచి బాకారం జాగీర్ వరకు చేపడుతున్న రోడ్డు పనులను శుక్రవారం చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య పర్యవేక్షించారు. రోడ్డు మధ్యలో నిర్మిస్తున్న కల్వర్టు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోడ్డు నిర్మాణంలో నాణ్యతను పాటించి త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఆయన వెంట టీపీసీసీ సభ్యుడు దర్శన్, బాకారం మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్‌యాదవ్, నాయకులు అనిల్ ముదిరాజ్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులు నిర్ధిష్టమైన లక్ష్యంతో ముందుకెళ్లాలి

అబ్దుల్లాపూర్‌మెట్, జనవరి 10 : విద్యార్థులు నిర్ధిష్టమైన లక్ష్యంతో ముందుకెళ్తే ఏదైనా సాధించవచ్చని డిప్యూటీ డ్రగ్స్ కంట్రోలర్, ఇండియా మినిస్ట్రీ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డాక్టర్ ఎ రాంకిషన్, అడిషనల్ డ్రగ్ కంట్రోలర్ డాక్టర్ వినయ్‌కుమార్ గుప్తా అన్నారు. లష్కర్‌గూడ పంచాయతీ సుర్మయిగూడలోని కేవేకే ఫార్మసీ కళాశాల విద్యార్థులు 'జీనియస్ గాల -2K25' పేరుతో శుక్రవారం నిర్వహించిన ఫ్రెషర్స్ డే వేడుకలకు వారు ముఖ్య అతిథులుగా హాజరై కళాశాల సెక్రటరి సతీశ్ కడియాలతో కలిసి జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులకు పలు సలహాలు ఇచ్చారు. అనంతరం సంక్రాంతి పండుగను పుస్కరించుకొని ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ రఘునందన్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.